DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం 23-02-2026

# మసీదు ప్రహరీ పనులు ప్రారంభం

- రూ.5 ఐదు లక్షలతో గోడ నిర్మాణం
- పనులకు శంకుస్థాపన చేసిన గ్రంథాలయ చైర్మన్
- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ సీతక్కకు కృతజ్ఞతలు

3





# ప్రభుత్వసంస్థల్లో... ప్రయివేటు దందాలు

## ఇసుక రీచుల్లో ఇష్టారీతి వ్యవహారాలు

- స్టాక్ యార్డ్ ల్లో కాంట్రాక్టర్లదే రాజ్యం.
- చట్టాలు వారికి చుట్టాలేనా..?
- టిజి ఎండిసి వారికి జేబు సంస్థే నా.!

వడ్డించే వాడు మనవాడైతే.... అనే నానుడి ఇక్కడి ఇసుక రీచుల్లో స్పష్టంగా గోచరిస్తోంది. భూపాలపల్లి జిల్లా మహాదేవపురం ఇసుక రీచులోని ఇసుకకు రాష్ట్ర వ్యాప్తంగా యమ డిమాండ్. ఆ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకున్న స్టాక్ యార్డ్ కాంట్రాక్టర్లు తమ పలుకు బడిని ఉపయోగిస్తూ తమ ఇష్టా రాజ్యాన్ని కొనసాగిస్తున్నారు. తమ చట్ట బద్ధమైన సంపాదనకు అదనంగా మరింత కూడగట్టు కొంటున్నారు.

6

భూపాలపల్లి ఫిబ్రవరి 22 ( డిడి 9 వార్త )

## నూతన రైస్ మిల్ ప్రారంభించిన మంత్రి సీతక్క

రైస్ మిల్ వ్యాపారంలో రాణించి నాణ్యతమనైన బియ్యాన్ని అందించాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు

3





# టౌన్ ప్లానింగ్ అధికారి చుట్టూ అవినీతి ఉచ్చు...

- కీసర సర్కిల్-1 మునిసిపల్ శాఖపై ఆరోపణలు
- కాసుల కోసమే కూల్చివేత జరిగిందా?అంటూ విమర్శలు
- అక్రమ కట్టడం అని కూల్చి... ఇప్పుడు సక్రమమంటారా?
- ప్రభుత్వ భూమి లో నిర్మాణం,నాలా కబ్జాపై నోరు మెదపరెందుకు?అంటూ ఆగ్రహం
- కథ వెనుక కథ బయటపడేదెప్పుడు?
- కొద్ది రోజుల్లోనే నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఎవరిది?

2

## తూంకుంట కేంద్రంగా సాగుతున్న వ్యవహారం పైనే అనుమానం

మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లాలోని శామీర్ పేట మండలం తూంకుంట వార్డ్ నంబర్ 300 లో ప్రభుత్వ భూమిలో నాలాను కబ్జా చేసి జరుపుతున్న భారీ షెడ్డు అక్రమ నిర్మాణ వ్యవహారం ఆ ప్రాంత టౌన్ ప్లానింగ్ అధికారి చుట్టూ అవినీతి ఆరోపణలు ఉచ్చు బిగిస్తుంది. అక్రమ నిర్మాణం అని గతంలో కూల్చి వేసి ఇప్పుడు చర్యలు తీసుకోక పోవడమే కాక కూల్చివేత విషయం పక్కన పెడితే కనీసం అక్రమ నిర్మాణాన్ని ఆపడానికి కూడా సాహసం చేయకపోవడం తోనే ఆరోపణలు అధికం అయ్యాయి.సంబంధిత శాఖాధికారులు కొందరు అందినకాడికి దోచుకోవడం వలనే ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు కొందరు. నాలా ఆక్రమణ ఆరోపణల మధ్య గతంలో అక్రమ కట్టడం అంటూ కూల్చివేసిన అధికారులు , కొద్ది కాలంలోనే మళ్లీ కొనసాగుతుండటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

డిడి9 వార్త స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం,హైదరాబాద్:







# టౌన్ ప్లానింగ్ అధికారి చుట్టూ అవినీతి ఉచ్చు...

## తూంకుంట కేంద్రంగా సాగుతున్న వ్యవహారం పైనే అనుమానం

- **నిర్మాణం నిలిపివేయకపోవడానికి కారణమేమిటి?**
- **లక్షల రూపాయలు చేతులు మారాయన్నది నిజమేనా?**
- **బహిరంగంగా నిర్మాణాలు జరుపుతున్న పర్యవేక్షణ ఏది**
- **ప్రధాన రహదారి పక్కనే నిర్మాణాలు జరిపిన టౌన్ ప్లానింగ్ అధికారికి కనపడదా?**
- **శరవేగంగా పనులు... వెనక ఉన్న ఆంతర్యం ఏమిటి?**
- **కూల్చివేత తర్వాత కూడా అదే చోట నిర్మాణాల జరిపిన చర్యలేవి**
- **చర్యలకంటే ముందే పూర్తి చేసేయాలన్న వ్యూహమా?**







తొలుత కథ కిచెన్ హోటల్ వెనుక చేపడుతున్నటువంటి నిర్మాణం అక్రమం అని టౌన్ ప్లానింగ్ అధికారి నేతృత్వంలో కూల్చివేయడం జరిగింది.కొన్ని రోజుల తరువాత మరల అదే స్థానంలో భారీ షెడ్డు అక్రమార్కులు నిర్మిస్తున్న అధి కారులు చర్యలు తీసుకోకపోవడం తో కేవలం కాసులకోసమే కూల్చివే సేరా? అంటున్నారు ప్రాంత వాసులు. కూల్చివేత కేవలం ఆ అధికారి చెప్పి న రేటుకి ఒప్పుకోకపోవడం వల్లనేనా జరిగింది అంటున్నారు మేధావులు.

మరల టౌన్ ప్లానింగ్ అధికారికి కావాల్సినంత సమర్పించడం వలన నే టౌన్ ప్లానింగ్ విభాగం మొత్తం మౌనంగా ఉందంటూ ఆరోపణలు వినప డుతున్నాయి. లేదంటే బహిరంగంగా పట్ట పగలు ప్రధాన రహదారి పక్కనే నిర్మాణాలు జరు పుతున్న అధికారులు పట్టించుకోవాలి కదా అందరికీ కనపడేది టౌన్ ప్లానింగ్ అధికారులు కు మాత్రమే ఎందుకు కన పడడం లేదంటూ ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమార్కులు అక్రమ కట్టడాలు శరవేగంగా రాత్రి పగలు తేడా లేకుండా జరుపు తుంటే అధికా రులు మాత్రం అటు వైపు కూడా తొంగి చూడక పోవడం పట్ల విమర్శలకు దారితీస్తోంది.

కూల్చివేస్తే భయపడి అధికంగా ముడుపులు పుచ్చుకోవచ్చనుకున్నారో ఏమో ఉన్నట్టుండి మరల నిర్మాణాలు చేపట్టిన ఈ సారి ఏ అధికారి కూడా అక్రమ కట్టడాన్ని ఆపలేకపోవడం పట్ల టౌన్ ప్లానింగ్ అధికారులు అభాసుపాలు అవుతున్నారు.కనీసం అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారో చెప్పాలని ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు గతంలో అక్రమంగా పేర్కొని కూల్చివేసిన నిర్మాణం ఇప్పుడు ఎలా కొనసాగుతోందన్న ప్రశ్నలకు సమాధానం కావాలని అంటున్నారు . నిర్మాణ పనులు బహిరంగంగానే కొనసాగుతున్నప్పటికీ పర్యవేక్షణ లోపించిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పనులు వేగంగా పూర్తి చేయాలన్న ఉద్దేశంతో శరవేగంగా నిర్మాణం కొనసాగుతోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్న నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ వ్యవస్థ పాత్రపై అనుమానాలు భారీ స్థాయిలో వ్యక్తమవుతున్నాయి ప్రభుత్వ భూములు, నాలాల పరిరక్షణ వంటి అంశాలు ప్రజా ప్రయోజనాలకు సంబంధించినవని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఇంత జరుగుతున్న డిప్యూటీ కమిషనర్ స్పందించకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి




# ప్రజాసేవ పట్ల అపార నిబద్ధత – నిస్వార్థ పాత్రికేయుడు

- **రామూర్తి గారికి గృహ మంజూరు చేయాలనే ప్రజల ఆకాంక్ష!**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

లక్ష్మిదేవిపేటకు చెందిన రామ్మూర్తి వెంకటాపూర్ మండలంలో గత రెండు దశాబ్దాలుగా పాత్రికేయ రంగంలో అచంచల సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా 20 సంవత్సరాలుగా సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ నిజాయితీ, నిష్పాక్షికతకు ప్రతీకగా నిలిచారు.



ఆర్థికంగా వెనుకంజలో ఉన్నప్పటికీ ఎప్పుడూ ప్రభుత్వ పథకాలపై ఆశలు పెట్టుకోకుండా, స్వార్థం లేకుండా ప్రజాసేవనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న అరుదైన వ్యక్తిత్వం రామూర్తీ గారిది. ఎన్నో ఒడిదుడుకులు, ఒత్తిళ్లు, ఇబ్బందులు ఎదురైనా నిజం కోసం నిలబడే ధైర్యసాహసాలు ఆయన ప్రత్యేకత. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, అవసరమైనప్పుడు అధికారులను ప్రశ్నిస్తూ ప్రజాపక్షాన నిలబడటం ఆయనకు అలవాటు.

మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు తన సేవలను విస్తరించి ప్రజల నమ్మకాన్ని సంపాదించారు. ప్రజలు ఎదుర్కొనే అన్యాయాలు, అక్రమాలు, అవినీతి అంశాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంలో ఆయన పాత్ర ప్రశంసనీయం. ప్రజలే తన బలం, ప్రజలే తన అండ అన్న నమ్మకంతో సేవలందిస్తున్న

**రామూర్తీ గారు నిజంగా గర్వకారణం.**

ఇలాంటి చురుకైన, నిస్వార్థ ప్రజాసేవకుడిని ప్రోత్సహించడం సమాజం బాధ్యత. ఆయన సేవలను గుర్తించి స్థానికంగా ఒక ప్రభుత్వ గృహాన్ని మంజూరు చేయాలని లక్ష్మిదేవిపేట మరియు వెంకటాపూర్ మండల ప్రజలు కోరుతున్నారు. ప్రజాపక్షాన, ప్రభుత్వానికి వారధిగా సేవలందిస్తున్న రామూర్తీ గారి కృషిని గుర్తించి ప్రభుత్వం తగిన గౌరవం ఇవ్వాలి. ప్రజాసేవే పరమోన్నత లక్ష్యంగా పెట్టుకుని అంచె అంచెలుగా ఎదుగుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసారా ఆకాంక్షిస్తూ, ఆయనకు అభినందనలు తెలుపుతున్నాము.

# వెంకటాపూర్ మండలం రామంజాపూర్

- **నూతన రైస్ మిల్ ప్రారంభించిన మంత్రి సీతక్క**

**డీ డీ వార్త, ములుగు బ్యూరో :**

వెంకటాపూర్ మండలం రామంజాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి గారు నూతనంగా నిర్మించిన రైస్ మిల్ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు . వారు నూతనంగా ప్రారంభించుకుంటున్న రైస్ మిల్ వ్యాపారంలో రాణించి నాణ్యతమనైన బియ్యాన్ని అందించాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు .

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను జిల్లా నాయకులు,సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా సన్మాన మహోత్సవం కార్యక్రమాలు

- **నూతనంగా ఏర్పడిన పురపాలక చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు దంపతులకు, కౌన్సిలర్లకు ఘనంగా సన్మాన మహోత్సవం...**
- **ఈ కార్యక్రమం పాల్గొన్న అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ....**
- **మున్నూరు కాపు సంఘం సేవా కార్యక్రమంలో ముందుండాలని ఎమ్మెల్యే జారే పిలుపు....**



**అశ్వరావుపేట:ఫిబ్రవరి 22 (డిడి 9 వార్త)**

అశ్వారావుపేట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు గారి అధ్యక్షతన మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ శ్రీమతి జూపల్లి శశికళ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ తో పాటు మున్నూరు కాపు సంఘానికి చెందిన ప్రజాప్రతినిధులు దండాబత్తుల ఆదిలక్ష్మి, కట్టా సింధుజ, కొట్టే నాగసునీత, అట్టం రమ్య (పోకల), చిన్నంశెట్టి శ్రీను, తిరుమలశెట్టి వెంకన్నబాబు గార్లకు శ్రీ సత్య సాయిబాబా కళ్యాణ మండపం నందు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు హాజరై కాపుసంఘ నాయకులతో కలిసి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం ప్రజా సేవలో ముందుండాలని కోరారు. కాపుసంఘం ఆధ్వర్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులను సత్కరించడం అభినందనీయం అని తెలిపారు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ మాజీ సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, రిపోర్టర్ రామారావు, నులకని శ్రీనివాస్, చిలకల గండి ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ శ్రీను, వైస్ ప్రెసిడెంట్ ఆకుల శ్రీను, రవి, ఉపేందర్, మండలంలోని మున్నూరు కాపు సంఘ ప్రతినిధులు, మరియు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు..



# మసీదు ప్రహరీ పనులు ప్రారంభం

- **రూ.5 ఐదు లక్షలతో గోడ నిర్మాణం**
- **పనులకు శంకుస్థాపన చేసిన గ్రంథాలయ చైర్మన్**
- **పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ సీతక్కకు కృతజ్ఞతలు**
- **తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సర్వర్ అహ్మద్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వెంకటాపూర్ మండలం లక్ష్మీ దేవి పేట గ్రామంలోని మదీనా మజీద్ ఆవరణకు ప్రహరీ గోడ పనులు ఆదివారం ప్రారంభించారు. పనులను తెలంగాణ మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సర్వర్ అహ్మద్ ముగ్గు పోసి పనులకు శ్రీకారం చుట్టారు. మసీదు నిర్మాణం తర్వాత పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మసీదుకు వచ్చిన సందర్భంగా ఆయన ఆవరణకు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. వెంటనే రూపాయలు ఐదు లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇటీవల స్థానిక సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ నేపథ్యంలో మజీద్ రూపకర్త సర్వర్ అహ్మద్ ముగ్గు పోసి పనులు ప్రారంభించారు.

మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

మదీనా మజీదుకు ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కను కోరిన వెంటనే స్పందించి నిధులు కేటాయించినందుకు ఆమెకు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సర్వర్ అహ్మద్ విలేకరుల ద్వారా పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్థానిక సర్పంచికి సైతం రుణపడి ఉంటామని ఆయన అన్నారు.

# వెంకటాపూర్ మండల కేంద్రంలో పేకాట రాక్షస క్రీడ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వెంకటాపూర్ మండల కేంద్రంలోని నాయకపు కాలనీల్లో వాట్సాప్ గ్రూపుల ద్వారా విచ్చలవిడిగా పేకాట నిర్వహణ జరుగుతున్నట్టు వెలుగులోకి వచ్చిన సమాచారం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఒకటి రెండు కాలనీలకే పరిమితమైనట్టుగా కనిపిస్తున్నా, ఈ దుష్ప్రవర్తన ప్రభావం మాత్రం అనేక కుటుంబాలపై పడుతూ వారి జీవన విధానాన్ని కుదేలు చేస్తోంది.

స్థానిక విద్యావేత్త సాద రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం, పురుషులు ఒకచోట, మహిళలు మరోచోట గుంపులుగా చేరి వేలాది రూపాయలు పేకాటలో కోల్పోతున్నారు. దీనివల్ల అప్పుల బారిన పడటం, కుటుంబాల్లో కలహాలు చెలరేగటం, ఆర్థిక ఇబ్బందులు తీవ్ర రూపం దాల్చటం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. సంవత్సరాలుగా ఈ పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ప్రజల్లో అసహనాన్ని రేకెత్తిస్తోంది. మండల అధికారులు, పోలీసులు, గ్రామ సర్పంచ్‌లు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా నాయకపు కాలనీల పెద్దలకు స్పష్టమైన కౌన్సిలింగ్ నిర్వహించి, యువతను మరియు మహిళలను ఈ దుష్ప్రవర్తన నుంచి దూరంగా ఉంచే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. చట్టప్రకారం కఠిన శిక్షలు అమలు చేసి, ప్రత్యేక దాడులు నిర్వహించి పేకాట ముఠాలను అరెస్టు చేసి జైలుకు పంపితేనే ఈ సమస్య అదుపులోకి వస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పేకాట రహిత వెంకటాపూర్ కోసం ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైంది. వెంటనే చర్యలు చేపడితేనే సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుంది.

# మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు గల ప్రధాన రహదారికి తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి..

- రహదారి వెంట లైటింగ్ ను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలి.
- భారీ వాహనాల కారణంగా ఏర్పడుతున్న దుమ్ము,ధూళి,కాలుష్యం నుండి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి..
- సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా)మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.

**మణుగూరు. ఫిబ్రవరి 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేసి, లైటింగ్ ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలను, దుమ్ము, ధూళిని నివారించాలని, ప్రజల ప్రాణాలను, ఆరోగ్యాలను కాపాడాలని, మరియు సాంబాయిగూడెం గ్రామంలోని విద్యుత్తు తదితర స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు కు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు రహదారిలో బొగ్గు టిప్పర్లు, ఇసుక లారీలు, ఇతర భారీ వాహనాలు విపరీతంగా రాకపోకలు సాగించడం వలన రోడ్డు మొత్తం గుంతల మయంగా తయారైందని, దీంతో ఈ రహదారిలో అనేక ప్రమాదాలు జరిగి, అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, గాయాల పాలవుతున్నారని, దీనికి తోడు రోడ్డు డ్యామేజ్ అయిన దగ్గర బీటీ వేసి ప్యాచ్ వర్క్ చేయవలసి ఉండగా, రోడ్డు వెంబడి దుబ్బ, యాష్ ,కంకర పోయడం వలన వాహనాల రాకపోకల సందర్భంగా విపరీతమైన దుమ్ము లేస్తూ, ఆ ప్రాంతం గుండా ప్రయాణించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు గారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, ఆర్ అండ్ బి అధికారులకు ఫోన్ చేసి రోడ్డు మరమ్మత్తులు వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా సాంబాయిగూడెం గ్రామంలోని విద్యుత్, తదితర స్థానిక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని కోరారు.





# మారేడుగొండ చెరువులోకి దేవాదుల జలాలు...

- మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

వెంకటాపూర్ : మండలంలో రామప్ప సరస్సు తర్వాత రెండో అతిపెద్ద చెరువు మారేడు గొండ చెరువులోకి ఆదివారం దేవాదుల లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేశారు. లక్ష్మీదేవి పేట, బూరుగుపేట, నర్సింగాపూర్, లక్ష్మీపురం, చక్రవర్తి పల్లి, గ్రామాలకు చెందిన రైతులు మారేడు గొండ చెరువు క్రింద రబీ వరి సాగు చేస్తున్నారు. మూడేళ్ల క్రితం చెరువు భారీ వర్షాలకు తెగిపోగా ఇటీవలే మరమ్మతులు చేపట్టారు. చెరువులో పూర్తిస్థాయి నీటిమట్టం లేకపోవడంతో రైతులు స్థానిక నాయకులు సమస్యను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. అధికారులతో మాట్లాడిన మంత్రి సీతక్క లిఫ్ట్ విడుదల చేసేలా సహకరించారు . దీంతో రబీవరి పంట కు నీటి ఇబ్బంది లేకుండా పంటలు పండించుకుంటామని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

దేవతల లిఫ్ట్ విడుదల చేసేందుకు సహకరించిన మంత్రి సీతక్కతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సేద సారంగం, లక్ష్మీదేవి పేట సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వీరగని రాజయ్య, ముడిగె బంగారి, నడిగుట్ట సుదర్శన్, కేతిరి సారయ్య, చిలుక కుమార్, తాళ్ల పెల్లి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.



# పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ MLA మెచ్చా...

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 22 (డిడి 9 వార్త)**

దమ్మపేట మండల కేంద్రంలో *అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ MLA, BRS పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు * పలు శుభ కార్యాల్లో పాల్గొన్నారు.పసుమర్తి కృష్ణారావు గారి కుమారుడి వివాహం ఇటీవలే జరగగా నేడు వారి నివాసానికి వెళ్లి నూతన వధువారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు అనంతరం కొత్తపేటలో మాజీ వార్డ్ మెంబర్ సున్నం చిట్టెమ్మ గారి మనవడి పంచల వేడుక మరియు మనవరాలి ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో వాతికొయ్యల అచ్యుత్ రావు,వార్డ్ మెంబర్లు దారా రాము,రూపా రాంబాబు, ఉయ్యాల లక్ష్మీ నారాయణ,అబ్దుల్ జిన్నా, గాజుబోయిన యేసుబాబు,యార్లగడ్డ శ్రీను,దారా జనార్ధన్,పసుమర్తి రాంబద్రం,రెడ్డిమల్ల నాగయ్య, బొల్లి కొండ ప్రభాకర్,బెక్కం వెంకటేశ్వరరావు,కౌలూరి నాగయ్య,బెజవాడ నరసింహం,సోయం రామారావు, పోలయ్య,భూక్యా రాజు తదితరులు ఉన్నారు.

# చిన్నారి హత్యకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలి

- కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (KVPS) జిల్లా ప్రధాన కార్యదర్శి
- రత్నం ప్రవీణ్

నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో SC వర్గానికి చెందిన చిన్నారి ప్రాణాలు కోల్పోవడం కేవలం ప్రమాదం కాదని, ఇది అగ్రకుల దౌర్జన్యం, వ్యవస్థాపిత నిర్లక్ష్యం మరియు సామాజిక నేరమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (KVPS) జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం ప్రవీణ్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రకుల పెత్తందారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతరలో వారి ఆర్థిక అరాచకత్వాన్ని అక్రమ వసూళ్లను ప్రశ్నించినందుకు దళిత కుటుంబానికి చెందినవారిని వారి పైన అన్యాయంగా అక్రమంగా మహిళలని చూడకుండా దౌర్జన్యంగా దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టడం జరిగిందని ఈ క్రమంలోనే వారి కూతురు రెండు నెలల పసిపాపను కాలితో తనడం వల్ల చిన్న పాప ఆయా సంఘటనలో మృతి చెందడం జరిగిందని ఈ విషయాన్ని అంతా గమనిస్తూ పోలీసులు ఏమి తెలియనట్టుగా విహరిస్తూ అగ్రకుల పెత్తందారులకు వత్తాసు పలుకుతూ నిర్లక్ష్యంగా ఉన్నారు తప్ప గొడవను ఆపే ప్రయత్నం చేయలేదని అన్నారు పోలీసులే ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉండడం వల్లే ఒక చిన్నారి ప్రాణం పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు దానికి గల ప్రధాన కారణం దాడికి పాల్పడిన వారు అగ్రకులానికి చెందిన వారే కావడం గమనార్హం అనంతరం బాధితుల పక్షాన నిందితుల పైన కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం గా వ్యవహరించడం ని సిగ్గుగా వ్యవహరించడం పోలీస్ వ్యవస్థకే మచ్చ తెచ్చేలా ఉందని అన్నారు కనీస భద్రతా చర్యలు తీసుకోకుండా అధికారుల కనుసన్నల్లోనే అగ్రకులానికి చెందిన నేరస్థులకు వత్తాసు పలకడం నిర్లక్ష్యంగా వ్యవహరించడం అత్యంత దుర్మార్గం. ఇది SC/ST (Prevention of Atrocities) Act, 1989 ఉల్లంఘనకు స్పష్టమైన ఉదాహరణ. ఈ ఘటన హత్యకు సమానమైన సామాజిక నేరం. దళితుల ప్రాణాల పట్ల ఉన్న పాలనా నిర్లక్ష్యానికి ఇది అద్దం పడుతుంది. కులవ్యవస్థ ఇంకా కొనసాగుతుందనే భయంకర వాస్తవానికి ఇది నిదర్శనం ఇప్పటివరకు ఒక్క అగ్రకుల నేరస్థుడిని కూడా అరెస్ట్ చేయలేదు

**SC/ST (POA) చట్టం కింద కేసు నమోదు చేయలేదు**




బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది ఇది రాజ్యాంగ ద్రోహం తప్ప మరొకటి కాదు.ఈ ఘటనపై SC/ST (POA) Act లోని సంబంధిత సెక్షన్ల కింద తక్షణమే కేసు నమోదు చేయాలి. అగ్రకులానికి చెందిన నేరస్తులందరినీ వెంటనే అరెస్ట్ చేయాలి. బాధిత కుటుంబానికి కనీసం రూ. 25 లక్షల పరిహారం వెంటనే చెల్లించాలి. సంబంధిత పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఈ ఘటనపై న్యాయ విచారణ ప్రకటించాలి. దళితుల ప్రాణాలు చవకగా మారిన ఈ వ్యవస్థపై మౌనంగా ఉండకుండా ప్రజాస్వామిక వాదులు, మేధావులు స్పందించాలని, న్యాయం జరిగే వరకు బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరుతున్నాము. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే, ఆధ్వర్యంలో బాధితుల తరుపున పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము.

# ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణా రావు

**డిడి9వార్త / పెద్దపల్లి ఫిబ్రవరి 22:**

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వ వార్డులో డాక్టర్ కేవీ. రావు గ్యాపాక్షర్ల కామన్ నిర్మాణం శంకుస్థాపన చేసిన తదుపరి 22 వ వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప రాజు గార్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. ముందుగా 22 వ వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు.వార్డు కౌన్సిలర్ ఉప్పు స్వరూప రాజు గార్లు ఎమ్మెల్యే విజయరమణా రావు ని ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నుగ్గిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్ మరియు కౌన్సిలర్లు శ్రీకాంత్,కొమ్ము సుధాకర్,అమ్రేశ్, కమల్, గుజ్జుల కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొ





## లగిశెట్టి అఖిల శ్రీనివాస్ దంపతులను ఆశీర్వదించిన బిఆర్ఎస్, రాష్ట్ర నాయకులు కౌశిక హరి

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 22:**

అంతర్గాం మండలం మద్దిర్యాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ లాగిశెట్టి సునీత తిరుపతి దంపతుల కుమార్తె అఖిల శ్రీనివాస్ దంపతుల నిశ్చితార్ధ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కార్మిక నేత, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశిక హరి వధూవరులకు అక్షింతలు వేసి వారిని ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మిక నేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అర్షణపల్లి రాజు, గాలెంకి ప్రసాద్, మద్దికుంట శంకర్, సాగర్ ,భూ పెల్లి ప్రసాద్, రాజి రెడ్డి ,రాజేందర్ ,నరేష్, చుక్కయ్య ,ప్రశాంత్ గౌడ్ , బరు పట్టి తిరుపతి, హరి యువసేన యూత్ నాయకులు పాల్గొన్నారు.



## మండల పరిషత్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం

- **ఎస్ఐ తాజుద్దీన్, అప్రమత్తతతో తప్పిన భారీ ప్రమాదం.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

గోవిందరావుపేట మండలం మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా స్టోర్ రూమ్‌లో మంటలు చెలరేగిన ఘటన కలకలం రేపింది. సెలవు దినం కావడంతో కార్యాలయం మూసివుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. ఉదయం సుమారు 11 గంటల సమయంలో కార్యాలయం పై అంతస్తులోని కిటికీ గుండా పొగలు, మంటలు బయటకు వస్తున్నట్లు పక్కనే నివసిస్తున్న చలం,గమనించారు. వెంటనే కార్యాలయ సిబ్బంది ఇక్బాల్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పసర ఎస్ఐ తాజుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజన్ వచ్చేలోపే అప్రమత్తంగా వ్యవహరించిన ఎస్ఐ తాజుద్దీన్ పక్కనే ఉన్న బాలుర హాస్టల్ విద్యార్థులను రప్పించి, కార్యాలయ సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే భారీ ప్రమాదం సంభవించే అవకాశం ఉండేదని స్థానికులు అభిప్రాయపడ్డారు. స్టోర్ రూమ్‌లో పాత ఫైళ్లు, పనికిరాని వస్తువులు ఎక్కువగా ఉండటం గమనార్హం. అయితే కార్యాలయానికి చెందిన ముఖ్యమైన, విలువైన రికార్డులు సురక్షితంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమా, లేక మరేదైనా కారణమా అనే విషయంపై విచారణ కొనసాగుతోంది. మంటలను అదుపులోకి తీసుకురావడంలో సహకరించిన హాస్టల్ విద్యార్థులను ఎస్ఐ తాజుద్దీన్ అభినందించారు. అప్రమత్తత, సమన్వయం ఉంటే ప్రమాదాలను ఎంత పెద్దవైనా నివారించవచ్చని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభ సమావేశం

- **యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ.**



**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 22:**

పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వివిధ కళా రంగాల్లో (మొత్తం 24 విభాగాలు) పని చేస్తున్న కళాకారుల సంక్షేమం, ఐక్యత, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సన్నాహక సమావేశం గోదావరిఖని లోని స్నేహ సాహితీ గ్రంథాలయంలో ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో కళాకారుల సమస్యలు, వారి అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించడం జరిగింది . జిల్లాలోని అన్ని రంగాల కళాకారులకు ఒక బలమైన ఐక్య వేదికగా "కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్" పనిచేస్తుందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కళాకారుల సంక్షేమం కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ ప్రెసిడెంట్ జనగామ తిరుపతి ఆధ్వర్యంలో. నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఇటీవల అనారోగ్యం తో మృతిచెందిన సీనియర్ కళాకారుడు జల్లారం సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని కళాకారులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సమావేశం కు పక్క జిల్లాల నుండి కళాకారులు శ్రీనివాస్, గంగ భవాని లు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. (కావా) కన్వీనర్లు అశోక వేముల, బడికల గణేష్, జక్కిని శ్రీలత, మేకల శ్రీకాంత్, రేయ్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో పెద్దపెల్లి జిల్లా ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము కుమార్ యాదవ్, సీనియర్ కళాకారులు దామెర శంకర్, వి6 శంకర్, జమ్మికుంట నుండి కళాకారులు గంగాభవాని, అచ్చ సత్యవతి, రాజేష్,గొట్టే మహేష్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్లకు వెలుగు... సేవలకు మరో మైలురాయి

- **విజయవంతంగా ఉచిత కంటి ఆపరేషన్ లు**
- **సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలుస్తున్న బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లాలో సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలుస్తున్న బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ విడత మెగా ఉచిత కంటి వైద్య శిబిరం మరోసారి ఫలితాన్ని ఇచ్చింది. శుక్రవారం నిర్వహించిన ఈ శిబిరం ద్వారా ఉచిత కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్ కు తరలించిన ములుగు నియోజకవర్గ ప్రజలు ఆదివారం విజయవంతంగా ఆపరేషన్ చేయించుకొని సురక్షితంగా ములుగు చేరుకున్నారు. కంటి సమస్యలతో ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ శిబిరం ఆశాకిరణంగా మారింది. నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో అత్యాధునిక పద్ధతులతో ఆపరేషన్లు నిర్వహించగా, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా తిరిగి రావడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. “డబ్బు లేక ఆపరేషన్ వాయిదా వేసుకుంటూ వచ్చాం. ఇప్పుడు ఉచితంగా కంటి చూపు వచ్చింది. జంపన్న గారికి జీవితాంతం రుణపడి ఉంటాం” అని లబ్ధిదారులు భావోద్వేగంగా తెలిపారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, “పదవులు ఉన్నా లేకున్నా ప్రజల సేవే నా లక్ష్యం. కంటిచూపు లేని వారి జీవితాల్లో వెలుగు నింపడం కంటే పెద్ద పుణ్యం లేదు. ముందు ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయి” అని స్పష్టం చేశారు. ములుగు నియోజకవర్గంలో ఇప్పటివరకు నిర్వహించిన 25 విడతల ఉచిత కంటి శిబిరాల ద్వారా వైల మందికి




చూపు ప్రసాదించడం విశేషం. ప్రజా సేవే పరమోన్నత ధ్యేయంగా సాగుతున్న ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజలు, నాయకులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# వేసవికి ముందస్తు చర్యలు..
# బోరింగ్ పంపుల మరమ్మత్తులు ప్రారంభం

**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 22 (డి డి 9 వార్త )**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఆ గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి నిఖిల్ ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.గ్రామంలో ఉన్న బోరింగ్లన్నింటిని పరిశీలించి, పని చేయని బోరింగ్ పంపులను గుర్తించి మరమ్మతులు చేపట్టి ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.వేసవిలో నీటి కొరత ప్రతి గ్రామానికీ ప్రధాన సమస్యగా మారుతుంది. ఈ నేపథ్యంలో ముందుగానే అప్రమత్తమై బోరింగ్ పంపుల మరమత్తుల పనులను ప్రారంభించడం సర్పంచ్ మల్లికార్జున దూరదృష్టిని ప్రతిబింబిస్తోంది. ప్రతి వార్డులోని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కార్యదర్శి నిఖిల్ చురుకుగా వ్యవహరిస్తున్నారు. గ్రామాభివృద్ధి పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న సర్పంచ్ మల్లికార్జున, తాగునీరు వంటి ప్రాథమిక అవసరంపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుతున్నారు. వేసవి తీవ్రత పెరిగేలోపే బోరింగ్ల మరమ్మతులు పూర్తి చేసి, ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలని అధికారులకు సూచనలు ఇచ్చినట్లు సమాచారం. గ్రామంలో ఎక్కడైనా బోరింగ్ సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి, నీటి ఇబ్బందులు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.గ్రామ ప్రజలు సర్పంచ్ నందిపాటి మల్లికార్జున, కార్యదర్శి నిఖిల్





కృషిని అభినందిస్తూ, ఇలాగే అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండి సేవలందించాలని ఆకాంక్షిస్తున్నారు. వారి చురుకైన చర్యలతో ఈ వేసవిలో తాగునీటి సమస్య

# జనగామ అమ్మ క్యాంటీన్

**జనగామ ఫిబ్రవరి22(డిడి9) వార్త**



ఈరోజు అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు పండుగ నరేష్ సల్ల మహేష్ మద్దెల కార్తీక్ బింగి నరసింహులు గుగులోత్ ప్రభాకర్ బొట్ల సాయి లకన్ సింగ్ ఎండి ఆఫ్రోజ్ సిద్ధిరాల వెంకట్ కోయాడ విశ్వ మానవతా దృక్పథంతో జనగామ గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి అన్న ప్రసాద వితరణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ గారు మాట్లాడుతూ ఈరోజు నిరుపేదలకు అన్న ప్రసాద వితరణ అందించినందుకు అమ్మ ఫౌండేషన్ కుటుంబ సభ్యులకి అమ్మ పౌండేషన్ టీం సభ్యులులకు ప్రతిరోజు మీ అమూల్యమైన సమయాన్ని ఇస్తూ నిరంతరం సేవా కార్యక్రమంలో పాల్గొని ఇతరులకి మార్గదర్శకంగా ఉంటు మన ఆలోచన ఆశయంలో మరియు మీరు ఇచ్చే సమయం ఇతరుల ఆకలి తీర్చడం కోసం భాగస్వాములు అవుతున్న టీం సభ్యులకి మరొకసారి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజల యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, పండుగ నరేష్, బింగి నరసింహులు, మద్దెల కార్తీక్ లక్కన్ సింగ్ ఎండి అఫ్రోజ్, కొయ్యాడ కవిత,కొయ్యడ విశ్వ,, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ప్రతిభకు వేదికగా మండల స్థాయి సైన్స్ ఫేర్..

**ఫిబ్రవరి 22 డిడి 9 వార్త వెంకటా-పురం.**

వెంకటాపురం మండల కేంద్రం లోని విజన్ స్కూల్ ఆధ్వర్యంలో ఈ రోజు మండల స్థాయి సైన్స్ ఫేర్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల నిర్వాహకులు శ్రీ వెంకటరామారావు బాహుబలేంద్రుని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సైన్స్ ఫేర్‌లో వెంకటాపురం మండలానికి చెందిన విజన్ స్కూల్, విశ్వజ్యోతి స్కూల్ మరియు వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం సుమారు 450 మంది విద్యార్థులు 160 వినూత్న ప్రాజెక్టులతో తమ ప్రతిభను ప్రదర్శించారు.

విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన వివిధ అంశాలపై సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణలు, సామాజిక సమస్యలకు పరిష్కార మార్గాలు, పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి వంటి అంశాలపై ప్రాజెక్టులు ప్రదర్శించారు.



ఈ ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. మండలంలోని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు సైన్స్ ఫేర్‌ను సందర్శించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే కాకుండా, సృజనాత్మకత మరియు పరిశోధనా దృక్పథాన్ని అభివృద్ధి చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి శాస్త్రీయ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఈ సైన్స్ ఫేర్ విజయవంతం కావడానికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# ప్రభుత్వ సంస్థల్లో... ప్రయివేటు దందాలు

- **ఇసుక రీచుల్లో ఇష్టారీతి వ్యవహారాలు.**
- **స్టాక్ యార్డ్ ల్లో కాంట్రాక్టర్లదే రాజ్యం.**
- **చట్టాలు వారికి చుట్టాలేనా..?**
- **టిజి ఎండిసి వారికి జేబు సంస్తే నా.!**

**భూపాలపల్లి ఫిబ్రవరి 22 ( డిడి 9 వార్త )**

వడ్డించే వాడు మనవాడైతే.... అనే నానుడి ఇక్కడి ఇసుక రీచుల్లో స్పష్టంగా గోచరిస్తోంది. భూపాలపల్లి జిల్లా మహాదేవపురం ఇసుక రీచులోని ఇసుకకు రాష్ట్ర వ్యాప్తంగా యమ డిమాండ్. ఆ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకున్న స్టాక్ యార్డ్ కాంట్రాక్టర్లు తమ పలుకు బడిని ఉపయోగిస్తూ తమ ఇష్టా రాజ్యాన్ని కొన సాగిస్తున్నారు.తమ చట్ట బద్ధమైన సంపాదనకు అదనంగా మరింత కూడగట్టు కొంటున్నారు. అక్రమ కాంటాలు .... సర్కారు లెక్క ప్రకారం ఇసుక రీచుల్లో ఇసుక నింపుకున్న లారీలను వేయింగ్ చేసి ఆయా వాహనాల ప్రమాణాలకు అనుగుణంగా బరువు చూసి తూకం చిట్టీ ఇస్తూ ఉంటారు, ఈ తూకం వేసే భాద్యత పూర్తిగా ఆ శాఖదే, కానీ ఇక్కడ తమ పలుకుబడిని, రాజకీయ పెత్తనాన్ని ఉపయోగిస్తున్న స్టాక్ యార్డ్ కాంట్రాక్టర్లు చట్టాలను పూర్తిగా తమ చుట్టాలుగా వాడుకుంటూ అధికారులను బురిడీ కొట్టిస్తున్నారు. క్షేత్ర స్థాయిలోని ఆశాఖ అధికారులు పూర్తి స్థాయిలో తమతమ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటున్నప్పటికి, స్టాక్ యార్డ్ కాంట్రాక్టర్ల పలుకుబడి ముందు ఆయా అధికారుల పనితనం పూర్తిగా గోదారిలో పోసినట్టుగానే కనిపిస్తోంది. ఇప్పటికైనా ఆశాఖ రాష్ట్ర స్థాయి అధికారులు స్పందించి ఇసుక రీచుల్లో సాగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేస్తారో.. లేక తాము కూడా స్టాక్ యార్డ్ కాంట్రాక్టర్ల పలుకుబడికి తలొగ్గుతారో వేచి చూడాల్సిందే మరీ... స్టాక్ యార్డ్ కాంట్రాక్టర్ల బాగోతాలు నెక్స్ట ఎపిసోడ్ లో



# పేరూరు గ్రామంలో మన్య సీమ పరిరక్షణ సమితి కమిటీ ఏర్పాటు

**వాజేడు ఫిబ్రవరి 22 (డీడీ9 వార్త):•**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు గ్రామంలో ఈరోజు (22వ తారీకు) మన్య సీమ పరిరక్షణ సమితి గ్రామ కమిటీని ఘనంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గొప్ప వీరయ్య ముఖ్య అతిథిగా హాజరై, కమిటీ ఏర్పాటును పర్యవేక్షించారు.

సమావేశంలో గ్రామ అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఏకగ్రీవంగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

**ఎన్నికైన బాధ్యతలు ఇలా ఉన్నాయి:**

•గ్రామ అధ్యక్షుడిగా – శ్రీ కోర గోపాల కృష్ణ
•ఉపాధ్యక్షుడిగా – తల్లడి శ్రీకాంత్
•కార్యదర్శులుగా – ఎంజాయ్ శ్రీనివాస్, కురుసం ప్రకాష్, తొర్రెం సాగర్, ఎంజాయ్ శ్రీ వేణు లక్ష్మీనారాయణ
•వాజేడు మండల ఇన్‌చార్జిగా – కురుసం కృష్ణమూర్తి

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గొప్ప వీరయ్య మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో సంఘాన్ని బలోపేతం చేసి గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.



కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు సంఘం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ గురుకుల కళాశాలను సందర్శించిన

## ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు

- **విద్యార్థికి మెరుగైన వైద్యం అందించి పూర్తిగా కోలుకునే వరకు ప్రిన్సిపల్ బాధ్యత తీసుకోవాలి**
- **వైద్య చికిత్స తీసుకుంటున్న సమీరా ఆరోగ్యం గురించి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ ఆరా**

**బోనకల్,ఫిబ్రవరి22,(డిడి9 వార్త):**

మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ గురుకుల కళాశాల ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థిని కళాశాల భవనం పై నుండి దూకిన సంఘటనను తెలుసుకొని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ కళాశాలను స్థానిక మండల ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి సందర్శించారు,

ఈ సందర్భంగా గురుకుల కళాశాలలో విద్యార్థులను గాయపడిన విద్యార్థిని యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు,అనంతరం సంఘటనపై కళాశాల ప్రిన్సిపల్ పద్మావతిని సంఘటనకు గల కారణాలు,విద్యార్థినికి అందుతున్న వైద్య గురించి అడిగి తెలుసుకుని ఆ విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించవలసిందిగా విద్యార్థిని పూర్తిగా కోలుకొనే అంతవరకు కళాశాల ప్రిన్సిపాల్,టీచర్లు పూర్తి బాధ్యత వహించాలని కోరారు,ఏపూరీ వేంకటేశ్వర రావు వెంట ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాగరాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ,మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,తోటపల్లి చిన్న సైదులు మాదిగ మండల ప్రధాన కార్యదర్శి మరీ కరణం మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు గద్దల రవీంద్ర మాదిగ,మంద వినోద్ పాల్గొన్నారు.



# జనగామ క్రైస్తవ సంఘాల బాప్టిస్టు పొలసమాజం
# & జనగామ ఫీల్డ్ ప్రాపర్టీ ప్రొటెక్షన్ కమిటీ

**జనగామ ఫిబ్రవరి22(డిడి9) వార్త**

జనగామ పట్టణంలోని మిషన్ ట్రస్ట్ ఆస్తులకు సంబంధించిన గంభీరమైన అక్రమాలు మరియు హైకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనపై మేము ఈ రోజు ప్రజలకు, మీడియాకు మరియు సంబంధిత అధికారులకు తెలియజేస్తున్నాము.

**హైకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన**

మద్రాస్ హైకోర్టులో నడిచిన C.S. No. 124 of 1994 కేసులో 19122024 తేదీన వెలువడిన తీర్పు ప్రకారం:

ప్రాపర్టీ అసోసియేషన్ అఫ్ బాప్టిస్ట్ చర్చస్ (PABC) ట్రస్టీ హోదా నుండి తొలగించబడింది. ట్రస్ట్ ఆస్తులను విక్రయించడం/బదిలీ చేయడం నిషేధించబడింది.

సీస్ 124,ప్లాంటిఫ్ అయిన డి. అనిల్ కుమార్ మరియు డి. సునీల్ రాజ్ గార్ల అడ్వకేట్ గారు పంపిన లీగల్ లెటర్ 02/09/2025 ప్రకారం అన్ని అక్రమ ఎంక్రోచ్చమెంట్స్ మరియు రిజిస్ట్రేషన్లు నిలుప వేయబడినవి మరియు ప్రెస్టన్ కాంపౌండ్ వాల్ మరియు డోర్ తిరిగి నిర్మించడం జరిగింది.

అదే లెటర్ డీసీపీ,ఏసీపీ,సిఐ మరియు రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ కి పంపిన వెంటనే అన్ని Sy No. 87,88 మరియు 89 నందు అన్ని రిజిస్ట్రేషన్లు మరియు కన్స్ట్రక్షన్



పెర్మిషన్స్ నిలుపబడినవి మరియు చప్పగా డీసీపీ సార్ తిరిగి వాల్ కట్టుకోమన్నారు.

అలాగే మున్సిపల్ కమీషనర్ గారికి మరియు సబ్‌రిజిస్ట్రార్ కి కూడా బిల్డింగ్ పెర్మిషన్స్, సవరణ రిజిస్ట్రేషన్ మరియు రిజిస్ట్రేషన్స్ కూడా చెయవద్దు అన్ని సమాచారం లీగల్ అడ్వెకేట్ ఆధ్వర లిఖిత పూర్వకంగా చెప్పడం జరిగింది మరియు ఆన్లైన్ లో రెడ్ ఫ్లాగ్ పెట్టారు.

ప్రెస్టన్ మరియు రతర్‌ఫోర్డ్ హాస్టల్ గోడల కూల్చివేత

జనగామలోని ప్రెస్టన్ కంపౌండ్ గోడ మరియు రదర్‌ఫోర్డ్ హాస్టల్ వెనుకభాగ గోడను అక్రమంగా కూల్చివేసి, అనుమతి లేకుండా తలుపు ఏర్పాటు చేయడం తీవ్రంగా ఖండించబడుతోంది.

ఈ అక్రమ చర్యలకు:

బక్క లక్ష్మణ్ మరియు తిప్పరపు ఆనంద్ ( వరి వెనుక తుమ్మ జగన్ మోహన్ హస్తం )

పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఈ చర్యల వెనుక తుమ్మ జగన్మోహన్ ప్రోత్సాహం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

చట్టపరమైన నేరాలు ఈ చర్యలు క్రింది భారతీయ శిక్షాస్మృతి (IPC) సెక్షన్లకు లోబడి నేరాలుగా పరిగణించబడతాయి:

సెక్షన్ 166 - ప్రభుత్వ ఉద్యోగి చట్టాన్ని ఉల్లంఘించడం

సెక్షన్ 167 - తప్పు పత్రాలు తయారు చేయడం

సెక్షన్ 409 - ట్రస్ట్ ఆస్తి దుర్వినియోగం

సెక్షన్ 420 - మోసం

సెక్షన్ 120B - కుట్ర

సెక్షన్ 468/471 - నకిలీ పత్రాల వినియోగం ఐక్యంగా పోరాటానికి పిలుపు

జనగామ 30 పోలా సమాజాల బాప్టిస్టు పాస్టర్లు మరియు జనగామ ప్రాపర్టీ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు ఈ అక్రమాలపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ ఆస్తులను రక్షించేందుకు ఇది ఐక్యత కోసం ప్రారంభమైన ఉద్యమం. "న్యాయం సాధించేవరకు మా పోరాటం కొనసాగుతుంది." మిషన్ ఆస్తుల రక్షణ కోసం అందరం ఒక్కటిగా నిలుద్దాం. వారి తరఫున జనగామ క్రైస్తవ సంఘాల బాప్టిస్టు పొలసమాజం జనగామ ఫీల్డ్ ప్రాపర్టీ ప్రొటెక్షన్ కమిటీ కార్యక్రమంలో పోలా సమాజాల బాప్టిస్ట్ పాస్టర్స్, జనగామ ఫీల్డ్ ప్రాపర్టీ ప్రొటెక్షన్ కమిటీ మరియు అన్నుహ్పురా సెంటనరీ బాప్టిస్ట్ చర్చి కమిటీ మరియు ఎల్డర్స్ పాలుగొన్నారు.



# ఏజెన్సీలో అందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్య సేవలు ..

**వెంకటాపురం ఫిబ్రవరి 22: డిడి 9 వార్త.**

ఏజెన్సీ డివిజన్ కేంద్రమైన భద్రాచలంలో కార్పొరేట్ స్థాయి అత్యాధునిక వైద్య సేవలను పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు నేతాజీ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ హేమంత్ కాకర్ల, డాక్టర్ శ్రీనివాస్ గడ్డంలు తెలిపారు. ఆదివారం వెంకటాపురం మండలం కేంద్రంలో యువన్ మోటార్స్ నందు భద్రాచలం నేతాజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరం ను వారు ప్రారంభించి మాట్లాడారు. ఆర్థోపెడిక్ రంగంలో మోకాళ్ళ కీళ్ల మార్పిడి, ఎముకలకు ,రోడ్డు ప్రమాదాల బాధితులకు 24 గంటలు ఎమర్జెన్సీ వైద్య సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అత్యాధునిక ల్యాపరోస్కోపీ శస్త్ర చికిత్సలను పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో నిపుణులైన వైద్యులతో అందిస్తున్నట్లు తెలిపారు. చిన్న, పెద్ద ఆపరేషన్, అపెండిక్స్, గాల్ బ్లాడర్, కిడ్నీలలో రాళ్లు, పైల్స్ ఫిస్టులా లకు లేజర్ చికిత్సలు గ్యాస్ సంబంధిత బాధలకు నివారణ చూపించబడునని తెలిపారు. అత్యంత క్లిష్టమైన ఆపరేషన్లను సైతం తమ ఆసుపత్రిలో చేసి జీవన దానం చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా 200 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను సైతం ఉచితంగా అందజేశారు. అదేవిధంగా రూ 2,500 విలువగల బిఎండి టెస్టును ఉచితంగా అందజేశారు. ఈ శిబిరంలో హాస్పిటల్ యాజమాన్యం తరఫున జక్కి



రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్లంపాటి నరసింహా రెడ్డి స్థానిక శిబిరం నిర్వహకులు సాధన పల్లి విజయ్ , కిరణ్ , హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# అమ్మ ఆత్మ శాంతించాలి

- **కాంగ్రెస్ పార్టీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క**

**వాజేడు, ఫిబ్రవరి 22 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వత్సవాయి జగన్నాథరాజు తల్లి వత్సవాయి సత్యవతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి చెందిన సత్యవతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మంత్రి, కుటుంబ సభ్యులు వత్సవాయి సురేష్, వత్సవాయి మణిబాబులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరుస వడ్ల వెంకన్న, దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు, కాకర్లపూడి విక్రాంత్ బాబు, తల్లడి ఆదినారాయణ, దాట్ల సీతారామరాజు, చెన్నం ఎల్లయ్య, ఎస్.కె ఖాజావలి, మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత, పూలూరి వేణు, అనుముల సంజీవ్, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్యవతి గారి ఆత్మకు శాంతి చేకూరాలని నాయకులు ప్రార్థించారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి సొంతింటి కల నెరవేరింది

- **గత పది ఏళ్లుగా ఇండ్లు లేక అవస్థలు పడ్డ పేదలు**
- **ప్రజా ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు అందజేస్తాం**
- **నూతన గృహప్రవేశ వేడుకలో మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్,సర్పంచ్ రామకోటేశ్వరరావు**

**బోనకల్,ఫిబ్రవరి22,(డిడి9 వార్త):**

మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నాగేశ్వరరావు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది,ఈ నూతన గృహప్రవేశ వేడుకకు మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్,రాయన్నపేట సర్పంచ్ కర్నాటి రామకోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా కర్నాటి రామకోటేశ్వరరావు మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో మధిర శాసనసభ్యులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని అన్నారు,గత పది ఏళ్లుగా ఇల్లు లేకుండా ఇబ్బంది పడినవారు సొంత ఇంటి నిర్మాణం పూర్తిచేసుకుని గృహ ప్రవేశం చేసుకోవడం సంతోషదాయకమన్నారు,

మిగలినవారు కూడా ఇందిరమ్మ గృహాలను త్వరగా నిర్మించుకొని గృహప్రవేశాలు త్వరగా చేసుకోవాలని లబ్ధిదారులకు తెలియజేశారు,త్వరలో రెండవ విడతలో కూడా మోటమర్రి గ్రామానికి మరిన్ని ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మోటమర్రి సర్పంచ్ మర్రి సురేష్,మోటమర్రి మాజీ సర్పంచ్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్,మంద కవి చంటి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 22(డిడి 9 వార్త)**

దమ్మపేట మండలం పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సత్తుపల్లి ప్రముఖ వైద్యశాలలు శ్రీనిధి హాస్పిటల్ మరియు లైఫ్ కేర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఘనంగా ప్రారంభించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం చాలా అవసరముందని తెలిపారు నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు ఇటువంటి ఉచిత హెల్త్ క్యాంపులు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ముఖ్యంగా ముందస్తు వైద్య పరీక్షల ద్వారా వ్యాధులను తొందరగా గుర్తించి చికిత్స పొందే అవకాశం కలుగుతుందని అన్నారు

ఈ వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న శ్రీనిధి మరియు లైఫ్ కేర్ ఆస్పత్రుల యాజమాన్యాన్ని వైద్యులను సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు ఈ

కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం. రాణి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు కూరం అర్జున్ రావు, బొల్లికొండ నాగేశ్వరరావు, వంకా జానకీరాముడు, మోకాళ్ల గురుమూర్తి , అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయికిషోర్ రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామపెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఆదివారం నాడు పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు. ఫిబ్రవరి 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదివారం నాడు పలు శుభకార్యక్రమాలలో పాల్గొని ఆశీర్వాదాలను అందజేశారు. మణుగూరు పట్టణం లోని హనుమాన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన అలేటి. అశోక్ రెడ్డి అనిత దంపతుల కుమారుడు పవన్ తేజ రెడ్డి మరియు నవ్య రెడ్డి ల వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులకు ఆశీస్సులు అందించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. అనంతరం పైలెట్ కాలనీ, గాంధీ నగర్ వాసులు కారం వెంకటేశ్వర్లు రత్తమ్మ దంపతుల కుమారుడు రవి మరియు మౌనికల వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.అనంతరం జరిగిన మరో కార్యక్రమంలో రామానుజవరం గ్రామం లోని తమ్మిశెట్టి.సంతోష్ రమాదేవి దంపతుల కుమార్తెలు లావణ్య మరియు వెంకట శ్రీల ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను దీవించారు. వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ రోజు జరిగిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాయం తోపాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు,సమితిసింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు,దుర్గంపూడి ఈశ్వర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,పాలమూరి రాజు, సామా శ్రీనివాస రెడ్డి,తమ్మిశెట్టి.సాంబశివరావు, పగిడేరు మాజీ సర్పంచ్ తాటి భిక్షం పాల్గొన్నారు.



